



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 23 జూలై 2025 పేజీలు 13


# మహిళలు కావాలి మహారాణులు

- ఇందిరాశక్తి మహిళాలోకానికి వరం
- గత పాలకులు అప్పులు తెచ్చి నెత్తిన రుద్దారు
- రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- మహిళా సంఘాలకు రు.3.29 కోట్ల చెక్కుల అందజేత






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 22): మహిళలు ఆర్థికంగా ఎదిగి మహారాణుల్లా విరాజిల్లాలని, వారి ఎదుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విదాలుగా వెన్నంటి ఉంటుందని రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున మంత్రికి స్వాగతం పలికారు. మిగతా 2లో

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు

### కలెక్టర్లకు సూచించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22): ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీ.సీ. బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మిగతా 3లో




## మున్సిపల్ భవన నిర్మాణ పనుల పరిశీలన

### త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 22): కొడంగల్‌లో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి మంగళవారం పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగతా 3లో

## తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చండి




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:22): జిల్లేడు- చౌదరి గూడెం లో నీ తహశీల్దార్ కార్యాలయం ను వెంబడే వెరెబిల్డింగ్ లో కి మార్చాలని పలువురు అధికారులు కోరుతున్నారు. సోమవారం నాడు రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి రికార్డు గదిలోకి నీళ్ళ వచ్చినయని తెలిపారు. మిగతా 2లో

## కలెక్టర్లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి

- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రుల వీడియో కాన్ఫరెన్స్
- ఇందిరమ్మ ఇళ్లు, భోజన వసతులు, భూభారతి, వనమహొూత్సవంపై స్పష్టమైన ఆదేశాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 22):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు మంత్రులు. పథకాల ఫలితాలు అర్హులైన పేద ప్రజలకు నేరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగతా 3లో



# కోహెడ సర్వే నెంబర్ 488లో దళితులకు ఇచ్చిన ఇనాం భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : భాధితులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 22) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ సర్వే నెంబర్ 488 లో దళితులకు ఇచ్చిన ఇనామ్ భూమిని జన చైతన్య యాజమాన్యంతో దాసర్లపల్లి దర్శన్ రెడ్డి కుమ్మక్కై కబ్జా చేశారని కోహెడ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ఆందోళనకు దిగారు.మంగళవారం కోహెడ గ్రామంలోని సంఘటన స్థలంలో రైతులు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ 1955లో ఇనాం యాక్ట్ ప్రకారం కోహెడ గ్రామం సర్వేనెంబర్ 488లో బేగరీ ఇనాం కింద 8 ఎకరాల ఒక గుంట భూమిని దళితులకు కేటాయించిందన్నారు.ఈ ఇనామ్ భూమిలో బాగాస్థుడైనా శీలం తులసయ్య పేరు మీద రెండు ఎకరాల ఒక గుంట భూమి ఉందని, శీలం తులసయ్య వారసులు శీలం జంగయ్య, శీలం యాదయ్య, శీలం నరసింహ, శీలం రంగయ్య, శీలం యాదగిరిలు వారసత్వాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు.1999లో స్వగృహ కంపెనీ యాజమాన్యానికి ఎకరా 14 గంటల భూమిని అమ్ముకోవడం జరిగిందన్నారు.సర్వే నెంబర్ 488లో అవకతవకలు జరుగుతున్నాయని 2016లో స్వగృహ కంపెనీ యాజమాన్యంపై కేసు వేయడం జరిగిందని, ఈ విషయమై స్వగృహ యాజమాన్యం సెటిల్మెంట్ కు వచ్చి తమ భాగానికి ఇదే సర్వే నెంబర్ లో నాలుగు ప్లాట్లను చూపించి హద్దులు కేటాయించగా అవి పూర్తిగా పార్క్ స్థలంలో కేటాయించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 488 కి ఎలాంటి సంబంధం లేని జన చైతన్య యాజమాన్యం, కోహెడ గ్రామానికి చెందిన దాసర్లపల్లి దర్శన్ రెడ్డి దళితులకు చెందిన 26 గుంటల భూమిలో రోడ్డును చూపించి కబ్జా చేస్తూన్నారన్నారు .ఈ విషయమై పెద్దల సమక్షంలో పంచాయతీ ఒప్పందం ప్రకారం దాసర్లపల్లి దర్శన్ రెడ్డి 26 గుంటల భూమికి 25 లక్షల రూపాయలను ఇప్పిస్తానని తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించి తమను మోసం చేశారని పేర్కొన్నారు.దళితులకు ఇచ్చిన ఇనామ్ భూమిని ఓ ఆర్ సి లేకుండా మార్పులు చేసి అక్రమంగా కబ్జాలు చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.దర్శన్ రెడ్డి జనచైతన్యతో కుమ్మక్కై కబ్జా చేస్తున్న తమకు చెందిన 26 గుంటల భూమిని తమకు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళలు కావాలి మహారాణులు

*మొదటిపేజీ తరువాయి...* అనంతరం నియోజకవర్గంలోని 3418 మహిళాసంఘాలకు గాను రూ.3 కోట్ల 29 లక్షల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ వస్తుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి అనేది మహిళలకు ఓ వరం లాంటిదని, మహిళలు వ్యాపార రంగంలోనికి ప్రవేశించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందుకోసం మహిళలకు వడ్డీలేని ఋణాలు ఇవ్వడంతో పాటు వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో మహిళ సంఘాలకు ఐదు పెట్రోల్ బంకులతో పాటు సోలార్ విద్యుత్ ప్లాంట్ కేటాయిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మహి ళా సాధికారితను విస్మరించిందని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న అప్పటి నాయకులు వారు కోటీశ్వరులయ్యారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నోరు పారేసుకుంటున్నాయన్నారు. రాబోయే మూడున్నర ఏళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల నెత్తిన మోపిన బారమేనన్నారు. వాస్తవాలను ప్రజలు గ్రహించాలని కావాలని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్దాలను నమ్మకూడదన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గ్రహించిన సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఒక కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజా సమస్యలను పక్కనబెట్టి రాష్ట్రాన్ని నిలువున్నా దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ప్రజా పాలన అమలయ్యిందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నరన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ఎప్పటికప్పుడు నూతన ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత పాలకుల కారణంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోంటూనే ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా అందిస్తున్న వడ్డీలేని ఋణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోలార్‌ప్లాంట్‌లు, క్యాంటీన్లు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండిగిర్ని, స్కూల్ యూనిఫార్మ్ వంటి స్వయం ఉపాధి పథకాలు ఆర్థిక స్వాలంబన అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బి కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ బాబర్అలీఖాన్, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ప్రియాంక శివశంకర్ గౌడ్, శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై యాదయ్య యాదవ్, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, విశ్వం, రఘు నాయక్, మసూద్ అలీఖాన్, పురుషోత్తం రెడ్డి, ఇబ్రాహిం, ఖదీర్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తబ్రాహ్మణపల్లికి సర్పంచే అయ్యే ఛాన్స్ దక్కెదెవరికో..!

▶▶ గత ప్రభుత్వహయంలో బ్రాహ్మణపల్లి నుండి విడిపోయి నూతన జి.పిగా కొత్తబ్రాహ్మణపల్లి

▶▶ సుమారు 1396 జనాభా, 1188 మంది ఓటర్లు కలిగిన ఈ జి.పిలో ఎస్సీలు 402, బిసిలు 203, ఇతరులు 791

▶▶ గత ఎన్నికల్లో జనరల్ మహిళకు రిజర్వ్ అయిన కొత్త బ్రాహ్మణపల్లి జి.పి ఈ దఫా ఎస్సీలకా, బీసీలకా లేక ఇతరులకు రిజర్వ్ కానుందా అన్న సందిగ్దంలో గ్రామస్థులు

▶▶ రిజర్వేషన్ అనుకూలిస్తే గ్రామస్థుల అభీష్టం మేరకు సర్పంచ్ బరిలో ఉంటా : మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 22): సర్పంచ్ ఎన్నికల నిర్వాహణ, రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వం నుండి నేటికి స్పష్టమైన ప్రకటన వెలువడనప్పటికి, సెప్టెంబర్ 30 నాటికి స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు తీర్పు నేపద్యంలో మాడ్గుల మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతిలలో ఏ నోటా విన్నా స్థానిక ఎన్నికల మాటే వినిపిస్తోంది. కాగా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో ఉండి 2019 ఎన్నికల నాటికి నూతన జి.పిగా ఏర్పాటైన కొత్తబ్రాహ్మణపల్లిలో ఈ దఫా సర్పంచ్ అయ్యే ఛాన్స్ ఎవరికి దక్కునోనన్న ఉత్కంఠ నెలకొంది. కొత్త జి.పిగా ఏర్పాటైన అనంతరం 2019 ఎన్నికల్లో జనరల్ మహిళకు రిజర్వ్ అయినకొత్తబ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో అప్పట్లో మొత్తం 1109 మంది ఓటర్లు ఉండగా 963 ఓట్లు పోలయ్యాయి. వీటిలో సర్పంచ్ బరిలో నిలిచిన ఏరువ జోజమ్మకు 493 ఓట్లు, మరో అభ్యర్ధిని అయిన తుమ్మ సౌమ్యకు 470 ఓట్లు రాగా 5ఓట్లు తిరస్కరణకు గురై ఒక ఓటు నోటాగా అప్పట్లో అధికారులు తేల్చారు. కాగా ప్రస్తుతం సుమారుగా 1396 జనాభా కలిగిన ఈ గ్రామపంచాయతిలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పురుషులు 194, మహిళలు 208 మొత్తంగా 402మంది, బీసి సామాజికవర్గానికి చెందిన పురుషులు 101, మహిళలు 102 మొత్తంగా 203మంది, అదే విధంగా ఇతర సామాజికవర్గానికి చెందిన పురుషులు378, మహిళలు 413 మంది ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఈ గ్రామపంచాయతిలో గత సర్పంచ్ ఎన్నికల నాటికి 1109 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 1188 మందికి పెరిగినట్లు, అందులో 571మంది పురుష ఓటర్లు, 617మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేపద్యంలో జనాభా ప్రాతిపదికన చూసినా రోటేషన్ పద్దతి అయినా ఎటువైపు నుండి చూసినా ఈ గ్రామపంచాయతి మరోమారు జనరల్‌కు లేదా జనరల్ మహిళకు రిజర్వ్ కావచ్చని స్థానికులు అంచనాకు వస్తున్నారు. ఏది ఏమైనా బీసి రిజర్వేషన్లతో పాటు రిజర్వేషన్ల ఖరారు, స్థానిక ఎన్నికల నిర్వాహణపై ప్రభుత్వం ద్వారా అధికారిక ప్రకటన వెలువడితేగాని రోజుకో రకంగా పుట్టుకొస్తున్న ఊహాగానాలు, ప్రచారాలకు తెరపడనున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రిజర్వేషన్ అనుకూలిస్తే ప్రజల అభీష్టం మేరకు సర్పంచ్ బరిలో ఉంటా



**తుమ్మ జోజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు**

గడిచిన ఐదేండ్ల కాలంగా మండల కోఆప్షన్ సభ్యులుగా తనకు కేటాయించబడ్డ మండలపరిషత్ నిధులతో పాటు అప్పటి జడ్‌పిటిసి గోరవరం ప్రభాకర్‌రెడ్డి సహకారంతో జడ్‌పి నిధులతో కొత్తబ్రాహ్మణపల్లిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషిచేశాను. 2023 అసెంబ్లి ఎన్నికల్లో టిపిసిసి కార్యదర్శి సుధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిల సలహాలు, సూచనలు పాటించి మాజీ ఎంపిపి దుగ్గింపూడి మల్రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జడ్డు చిన్నపురెడ్డి, మాజీ సర్పంచ్ మంగమ్మనాగయ్య, గ్రామస్థుల సమన్వయంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు కృషిచేశాం. ప్రస్తుతం ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో గ్రామంలో అండర్‌డ్రైనేజ్ నిర్మాణం, సిసిరోడ్లు తదితర అభివృద్ధి పనులకు చేపట్టడం జరిగింది. రాబోవు గ్రామపంచాయతి ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే ప్రజల అభీష్టం మేరకు కొత్త బ్రాహ్మణపల్లి సమగ్రాభివృద్ధిని కాంక్షించి తాను సర్పంచ్ బరిలో ఉంటాను.

## జిల్లెల్ గూడ కమల నగర్ కాలనీలో ఫలహారం బండి ఊరేగింపు





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22):జిల్లెల్ గూడ కమల నగర్ ల్లో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ కమలనగర్ కాలనీ నందు నవ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సాహాలలో భాగంగా ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక పోతురాజుల వీరంగం, శివసత్తులు, అంగరంగా వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు. విచ్చేసిన అతిథులకు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, వంశీ, నవ భారత్ యూత్ కమిటీ సభ్యులు, మాదరి రమేష్, చిన్న రాము, సాయి, స్వామి, లప్ప లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చండి

*మొదటిపేజీ తరువాయి...* ఆ భవనం పురాతన కాలంలో కట్టిన బిల్డింగ్ పై కప్పు పెచ్చులు ఊడిపడుతున్నయని, అసలే వర్షాకాలం కాబట్టి రికార్డులు తడువకుండ చేసే బాధ్యత సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కొత్త బిల్డింగ్ లకు మార్చాలి అని తెలిపారు.తహసీల్దార్ జగదీశ్వర్ ను వివరణ అడగగా తహశీల్దార్ జగదీశ్వర్ స్పందించి రాత్రి కురిసిన వర్షా నికి రికార్డ్ గదిలోకి నీళ్లు వచ్చిన మాట నిజమేనని ఆయన అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి ఎప్పుడూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాబట్టి తొందరలో వెరె బిల్డింగ్ లకు మార్చాలి అని తహశీల్దార్ జగదీశ్వర్ ఉన్నతాధికారుల కు సమాచారం చెరవేస్తనని ఆయన తెలిపారు.%అ% ఈ కార్యాలయం మర్చకపోతే రికార్డులు తడిసిపో తాయని ఆయన తెలిపారు.

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి...

మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దృష్టి:**
ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండా చూడాలని మంత్రులు ఆదేశించారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణంపై పురోగతిని సమీక్షిస్తానని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు:**
భూభారతిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు.

**హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు:**
బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించాలి. వారంలో ఒక్కరోజు కలెక్టర్లు హాస్టళ్లలో బస చేయాలని సూచించారు. పెరిగిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన భోజనం అందించాలన్నారు. పరిశుభ్రత, శానిటేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నెలకోసారి పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

**మహాలక్ష్మి పథకంలో ఉత్సాహవంతమైన స్పందన:**
ఈ పథకంలో ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని వెల్లడించారు. బుధవారం 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలు నిర్వహించాలన్నారు.

**వనమహోత్సవం – విస్తృత మొక్కల నాటింపు:**
వనమహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

మేడ్చల్ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ...ఈ సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ... "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై



ప్రత్యేక దృష్టి సారించాం. భూభారతిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, తాగునీటి వసతులపై అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. వనమహోత్సవాన్ని అన్ని మండలాల్లో ప్రజలతో కలిసి విజయవంతంగా నిర్వహించేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేశాం," అని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లోని సౌకర్యాలతో పాటు అధికారుల పర్యవేక్షణ, వన మహోత్సవం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో చేపడుతున్న పనులు, సీఎంఆర్ డెలివరీలతో పాటు ఐటిఐ, ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్) కేంద్రాల్లో ప్రవేశాలు తదితర అంశాలపై మంత్రులు అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం కింద భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి దిశగా అధికారులు పనిచేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిపెట్టుకొని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంట గదులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, వంటలు చేసే క్రమంలో స్టేయిన్ లెస్ పాత్రలను వినియోగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గురుకులాలు, వసతి గృహాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే మటన్, చికెన్ వడ్డించే రోజుల్లో ప్రత్యేక అధికారులు కచ్చితంగా సందర్శించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో వైద్య సదుపాయాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణకై ఐటిఐ, ఏటిసి లలో అత్యధిక ప్రవేశాలకై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా ఈత, తాటి చెట్ల మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ భవన నిర్మాణ పనుల పరిశీలన



మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతరం స్థానిక బాలాజీనగర్‌లో వరద కాలువను పరిశీలించారు. సమీపంలోనే ఉన్న కాలనీలోకి వరద నీరు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ పురోహితులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్‌తో పాటు అధికారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బీసీ హస్టల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. హస్టల్‌లో వంట గది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్‌లో వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, బియ్యం, వంట కూరగాయలు, వంట సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం



బీసీ హస్టల్‌లో అన్నంను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

అందించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఆలయ ఈవో, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు తగినంత యూరియా నిల్వ ఉంది

- రైతులు పుకార్లను నమ్మవద్ద
- జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం



వికారాబాద్ జిల్లా ప్రతినిది,
మేజర్ న్యూస్(జులై 22): వికారాబాద్ జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉందని జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం పేర్కొన్నారు. అన్ని ఎరువుల దుకాణాల లో ఎల్లప్పుడు నిల్వ ఉండేలా చూస్తుందని ప్రైవేట్ దుకాణాలు, సొసైటీలు, మార్క్‌ఫెడ్ గో డౌన్ లలో తగినంత యూరియా తగినంత యూరియా నిల్వలు ఉందన్నారు.

యూరియా కొరత గురించి ఎలాంటి పుకార్ల ను నమ్మవద్దని తెలిపారు. రైతులు సన్న యూరియా కు బదులు దొడ్డు యూరియాను వాడాలి. సన్న యూరియా త్వరగా నీటిలో కరిగి పోషకాలు నెలలోని పొరలోకి పోయి మొక్కలకు అంద దని, దొడ్డు యూరియా నీటిలో నెమ్మదిగా కరిగి మొక్కకు అందుబాటులో కి వస్తుందని తెలిపారు.

# దేవేందర్ నగర్ కాలనీ పేస్ 2 నూతన కార్యవర్గం ఎన్నిక...

- కాలనీ అధ్యక్షులుగా చిన్నం గణేష్
- ప్రధాన కార్యదర్శిగా బైరు మధు
- కోశాధికారిగా పారుపల్లి సోమనరసింహ




**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 22**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ పేస్ -2 అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించి, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్న శుభ సందర్భంగా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెన్న రాజు ,దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ -2 అధ్యక్షులు చిన్నం గణేష్, ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ



కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని, కాలనీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు చిన్న గణేష్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు బైరుగౌండ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బైరు మధు, కోశాధికారి పారుపల్లి సోమనసింహ, ముఖ్య సలహాదారులు సత్తయ్య ,యాదగిరి, అంజయ్య, బాలేశం, ఉపాధ్యక్షులు బడక సోములు, జోగు ఆంజనేయులు, భీమగోని రవి గౌడ్, మన్నె గోవర్ధన్, ఉప కోశాధికారులు కర్ర బీరప్ప, మల్యాల రాజశేఖర్, ఎస్కె అబ్దుల్లా , కప్పే బిక్షపతి ,గొడుగు కరుణాకర్, ఏనుగు భాస్కర్ ,చిన్నం రాములు,గిరి ,బొంగు మల్లేష్ ,తాటిపల్లి నాగరాజు, తాటిపల్లి సాయికుమార్, తుప్పలు శ్రీశైలం, శ్రీశైలం, మల్లయ్య, మేనయ్య ,సోమయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ – 2 అధ్యక్షుడు చిన్నం గణేష్

**AFFIDAVIT**

I, Mohammed Tajoddin S/o Mohammed Khaja Miya, R/o. H. No. 2-56, Mitakodur Village, Vikarabad Dist., Telangana - 501501. My date of birth is 02-08-1998. Father Name : Mohammed Khaja Miya, Mother Name : Mohammed Bibi Begum. I am swearing this affidavit to declare the correct information for the purpose of passport correction/ re-issue. The content of the affidavit are true and correct to the best of my knowledge and belief if anything false I will be held responsible.

Deponent

D. Narasimha Murthy
B.A., LL.M. (Ph.D.)
Notary & Advocate,
Vikarabad

**పబ్లిక్ నోటీస్**

వికారాబాద్ జిల్లా, పరిగి మండలం, చిట్యాల గ్రామానికి చెందిన మాల వెంకటయ్యకు చెందిన భూమి సర్వే నెంబర్ **73/అ 2/1/2**లోని **24** గుంటల భూమి మరియు అదే గ్రామానికి చెందిన మాల లక్ష్మికి చెందిన సర్వేనెంబర్ **73/అ 1/1/2** లోని **17** గుంటల భూమిని హైదరాబాద్కు చెందిన మహమ్మద్ ఇలియాస్ జమాల్ తండ్రి ఇబ్రహీం జమాల్ గారు కొనుగోలు చేస్తున్నారు. అభ్యంతరాలు ఉంటే కింది నెంబర్లకు తెలపగలరు.
ఫోన్: **8008137070, 8977777857.**

# నిషేధిత పొగాకు, అమ్మకాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

## షాహిన్ నగర్ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన బాలాపూర్ పోలీసులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 22):నిషేధిత పొగాకు గుట్కా ఉత్పత్తులు, అక్రమ అమ్మకాలపై బాలాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాహినగర్ ప్రాంతంలోనీ బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ ఆధ్వర్యంలో పాన్ షాప్, తదితర దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. నిషేధిత గుట్కా, ఎలక్ట్రానిక్ సిగరెట్లు, రోలింగ్ పేపర్లు వంటి పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి, అక్రమంగా విక్రయిస్తున్న నిషేధిత పొగాకు సంబంధించిన ప్యాకెట్లు లభ్యం కావడంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి, జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.అక్రమ పొగాకు ఉత్పత్తులను విక్రయించి, చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులకు హెచ్చరించారు. నిషేధిత పొగాకు, రోలింగ్ పేపర్లు, సిగరెట్లను ప్రజలు సేవించొద్దని వాటికి దూరంగా ఉండాలని, ప్రజలు వాటికి బానిస అవ్వడమే కాకుండా, తమ ఆరోగ్యాలు దెబ్బ తిని తమ ప్రాణాలని సైతం కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నిషేధిత పొగాకు ఉత్పత్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ వంతు ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి నిషేధిత పొగాకు ఉత్పత్తులను బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణా దారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, సోహెల్, సీనియర్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

## ఎంఈవో రాందాస్ ▶▶ జన సందేశ్ ఫౌండేషన్ చైర్మెన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జులై 22) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రాందాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. జన సందేశ్ ఫౌండేషన్ చైర్మెన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ పెట్టగలరని అన్నారు. అందులో భాగంగా కంటిచూపు సమస్యలను పరిష్కరించేందుకు ఈ ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. మొబైల్ ఫోన్‌ను అధికంగా వాడకంతో కంటి చూపును త్వరగా కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున మొబైల్ ఫొన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ నెల 3వ తేదిన విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షలో 47 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించి నేడు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వహకులు ప్రొఫెసర్ ఎస్‌కె భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, జన సందేశ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దన్నె భాషయ్య, లయన్స్ క్లబ్ కంటి హస్పిటల్ డాక్టర్ ఎమ్ఎస్ రెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ అశ్వాల బాల్‌రాజ్, ఓరుగంటి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుబియానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల్లో భరోసా నింపుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి

▶▶ ఆశిరెడ్డిపల్లికి చెందిన బాధిత కుటుంబానికి రూ.52వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

▶▶ వివరాలు వెల్లడించిన ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ ప్ర. కార్యదర్శి ఓంప్రకాష్‌రెడ్డిలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 22): అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆధునిక వైద్యానికి నోచుకోని నిరుపేదల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా నింపుతున్నట్లు మాడ్గుల మండలం ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డిలు అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల పేదలకు ఈ పథకం ద్వారా లక్షల రూపాయల వైద్యఖర్చులను కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మంజూరుచేసినట్లు వారు తెలిపారు.ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కన గంటి కొండల్‌రెడ్డి తండ్రి గత యేడాది అనారోగ్యంతో హైద్రాబాద్ ఓవైసి ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆయన వైద్యానికి అయిన ఖర్చుల్లో 52వేల రూపాయలు ప్రభుత్వం



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసినట్లు మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి మంజూరైన 52వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును హైద్రాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి , నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు వారు తెలిపారు.

# కలెక్షన్ల కోసం ఖద్దరు వేసుకోవద్దు

▶▶ ఆరు నెలల్లో పాఠశాల రూపురేఖలు మారుస్తా

▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 22): రాజకీయాల్లో నాయకుడిగా ఉన్న ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉంటుందని, ఖద్దరు బట్టలు వేసుకునేది ఖరీదైన కార్లలో తిరిగేందుకో, కలెక్షన్ల కోసమో కాదని నిరంతరం ప్రజా సేవకు అంకితం కావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా నిర్మించనున్న అదనపు గదుల పనులను ఆయన ప్రారంబించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పూర్తి స్థాయిలో ఆయన పరిశీలించారు. కేవలం ఒక ఎన్జీవో సంఘం సహకారంతో సుమారు రూ.40 లక్షలతో పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని, అదే పూర్వ విద్యార్థులంతా ఏకమైతే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆరు నెలల్లో పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎవరు సహకారం అందించకపోయినా పాఠశాల అభివృద్దిని తన బాధ్యతగా తీసుకుంటానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహాతం గ్రామీణ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగాడని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లబిస్తుందని అది సమాజానికి ఎంతో ఉపమోగపడుతుందన్నారు. గత పదేళ్లలో పాలకులు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇలా ఉందంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత విద్యావ్యవస్థ పట్ల పాలకులు చూపిన శ్రద్ధ ఏంటో అర్థమవుతుందన్నారు. ఇక్కడ పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తామని పాఠశాల భవనాన్ని కూల్చిన వారు తరువాత దానిని పట్టించుకోలేదన్నారు. ఎంతో చరిత్ర కలిగిన పాఠశాల దుస్థితి తనను కలిచి వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుదాం

## మైనింగ్ శాఖ ఏడి నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 22): ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందామని మైనింగ్ శాఖ ఏడి నర్సింహారెడ్డి అన్నారు. వనమహోత్సవంలోభాగంగా మంగళవారం మండలంలోని రాచులూరు సర్వే నంబర్ 525/1 లో గనుల భూగర్భ శాఖ అటవీశాఖ, రాక్ శాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సునీత టెక్ సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ..చెట్టు ప్రగతి మెట్లని, నేడు నాటి మొక్కలు భవిష్యత్తు తరాలకు వన సంపదగాఉపయోగపడుతుందని అన్నారు. మొక్కలతో వాతావరణంలో వేడిని తగ్గించిఆక్సీజన్ ఇస్తాయని ప్రజలు ఖాళీ స్థలాలలో, చెరువుల గట్టులపై, తమ ఇంటి పరిసరాలు, వ్యవసాయ పొలాలలోమొక్కలు నాటాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ భావన, రాక్ శాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పూర్ణచందర్, పిఆర్ఓ డిఎన్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షకాలం వచ్చిందంటే ఆ కాలనీ ప్రజల గుండెల్లో "గుబులు, గుబులు "

● కొద్ది పాటి వర్షం తోనే తాండూరు లోని కొన్ని కాలనీలు జలమయం ● కొన్నేళ్లుగా ఇదే ఘోరం ● చిలుక వాగు పనులు పూర్తి కాకనే ఈ దుస్థితి ● ప్రభుత్వం పై శాపనార్తలు పెడుతున్న జనం



వర్షం నీటికి మునిగిన కాలనీ.

**తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 22):** కొద్దిపాటి వర్షాలు పడగానే తాండూరు పట్టణంలోని కొన్ని కాలనీలు పూర్తిగా జలమయం కాగా, మరికొన్ని కాలనీలా పరిస్థితి అగమ్య గొచరంగా తయారవుతున్నాయి. దీంతో ఆయా కాలానీలా ప్రజలు నానా అవస్థలుపడుతున్నారు. ఇందులో భాగంగానే సోమవారం రాత్రి కొద్ది పాటి భారీగాకుర్సిన వర్షం మూలంగా పట్టణంలోని చిలుక వాగుకు అనుకోని ఉన్న మార్కెండియా కాలనీ, అయ్యప్ప నగర్, గ్రీన్ సిటీ, తదితర కాలనీలలో పెద్ద ఎత్తున నీరు నిలిచి పోయింది. ముఖ్యంగా మార్కండేయ కాలనీ ప్రజల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రోడ్లు అన్నీ జలమయం కావడం, కొన్ని ఇళ్లలోకి నీరు చేరి పోయింది. సోమవారం అర్ధ రాత్రి నుండి మంగళ వారం ఉదయం వరకు ఆ కాలనీ ప్రజలు బయటకు రాని దుస్థితి నెలకొంది. పరిస్థితి ఘోరంగా మారడం తో క్రింది ప్రాంతంలోని మహబూబ్ నగర్ ప్రధాన రోడ్ ప్రాంతంలో నిలిచి పోయిన నీరును జేసీబీ యంత్రంతో తొలగించడంతో నీరు బయటకు వెళ్లిపోవడంతో పరిస్థితి కొద్దిగా మెరుగుపడింది. ఈ కాలనీలా పరిస్థితి ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే దుస్థితి నెలకొంటుంది.. పైప్రాంతం నుండి ప్రారంభించిన చిలుక వాగు పనులు పూర్తి కాక పోవడం తోనే ఈ పరిస్థితి నెలకొంది అని చెప్పవచ్చు. కోట్లాది రూపాయలతోని ఈ పనులు ప్రారంభించిన, పనులు మాత్రం నత్త నడుకగా నడుస్తున్నాయి. చిలుక వాగు నిర్మాణం పనుల్లో నిబంధన లు పాటించకుండా పోవడం కాల్వను కుదించి నిర్మాణం చేయడం, సరైన నాణ్యత లేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితి కొన్నేలుగా నెలకొని ఉండడంతో ప్రజలు మాత్రం నానా అవస్థలు పడుతున్నారు. తాండూరు ప్రాంతం నుండి ప్రభుత్వంకు పెద్ద మొత్తం లో ఆదాయం సమాకూరుతున్న అభివృద్ధి లో మాత్రం ఆమాడ దూరంలో ఉంటుంది అని పలువురు అంటున్నారు. ప్రతి ఏటా వాన కాలంలో ఘోరమైన దుస్థితి నెలకొంటున్న ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదని ప్రభుత్వం పై ప్రజలు శాపనార్తలు పెడుతున్నారు.







# నేర రహిత సమాజం కోసం పనిచేద్దాం...

● డ్రగ్స్ నిర్మూలపై ప్రత్యేక దృష్టి
● చట్టాలపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
● జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

పూడూర్ ,మేజర్ న్యూస్ (జూలై 22): నేర రహిత సమాజం కోసం కలిసి పని చేద్దామని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అధికారుల నిబద్ధత కృషి సేవా భావం సమాజానికి ఎంతో అవసరం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్గోముల్ (మన్నెగూడ) పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులపై జాప్యం చేయకుండా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నేరాలు తగ్గినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పోక్సో చట్టం, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, మహిళపై జరుగుతున్న అఘాయిత్యాల ను అరికట్టాలన్నారు. అత్యవసరమైతే 100 డయల్ చేసి పోలీసుల రక్షణ ఎ ొ ం ద ా ల ని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కొరకు పనిచేయాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 కు కాల్ చేయాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఉపేక్షించే లేదని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల బ్యాంకు ఖాతా ఎటిఎం ఓటీపీ వంటి వివరాలు తెలుపరాదన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని హెచ్చరించారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,సిఐ శ్రీనివాస్ రెడ్డి ,ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం...

### మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జూలై 22 ):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని బోడుప్పల్ నగర 5 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభాగ్యులకు ఆపన్న హస్తము అందిస్తుందని, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని తెలిపారు. ఈ మేరకు ఐదో డివిజన్ ఎన్ ఐ ఎన్ కాలనీ కి చెందిన బత్తుల మల్లారెడ్డి కుటుంబానికి మంజూరైన 50,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బు సత్యనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



యాలాల్ మేజర్ న్యూస్:(జూలై 22) మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన దాదాపు 877 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం 54 మంది లబ్ధిదారులకు 54,06,264/- కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి,మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా, హన్మంత్ ముదిరాజ్, చెన్నారం అనిల్ కుమార్, కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఢిల్లీ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మనుకు ఆహ్వానం..



PONNAM PRABHAKAR
M.A. LLB
Minister for Transport, BC Welfare, Government of Telangana

Off: Dr.B.R.Ambedkar Telangana State Secretariat, Room No. 27, 5th Floor, Hyd-22. Ph: 040-23459924/25
email: transportministerpeshi@gmail.com
Res: Quarter No.5, Ministers Quarters, Road No.12, Banjara Hills, Hyd-34. Ph: 040-29553983

శ్రీ బి.ఎస్. ఆంజనేయులు గారికి,

నమస్కారములు

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఉన్నత స్థాయి పౌర సేవకులు, మీడియా అధికారులు మరియు కార్పొరేట్ రంగం వంటి భారతదేశ అధికార నిర్మాణంలో OBC లు లేకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ మరియు న్యాయ యోధుడు శ్రీ రాహుల్ గాంధీ పదే పదే ఎత్తి చూపారు.

మహాత్మా ఫూలే, మహాత్మా గాంధీ, సావిత్రిబాయి మరియు బాబాసాహెబ్ కలలను సాకారం చేసుకోవాలంటే అత్యున్నత అధికార స్థానాల్లో OBC వర్గాల ఉనికి అవసరమని శ్రీ రాహుల్ గాంధీ గారి గట్టి విశ్వాసం. నేడు మనం అణగారిన వర్గాల సామాజిక, విద్య మరియు ఆర్థిక అభ్యున్నతి కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. దీని కోసం బలమైన మరియు శక్తివంతమైన OBC ఉద్యమం అవసరం.

ఈ నూతన ప్రారంభాన్ని ప్రకటించడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన OBC నాయకులు **జూలై 25, 2025న ఉదయం 10 గంటలకు** ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో సమావేశమవుతున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ వర్గాలను ఏకం చేయడంలో మరియు అవగాహన కల్పించడంలో మీ యొక్క పాత్ర చాలా ముఖ్యమైనది. గౌరవ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారు మరియు లోకసభ ప్రతిపక్ష నాయకులు, జస్టిస్ వారియర్ శ్రీ రాహుల్ గాంధీ గారు పాల్గొనే ఈ కార్యక్రమంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

ఈ చారిత్రాత్మక పరిణామంలో పాల్గొని మనం మార్గదర్శకులం అవుదాం. బలహీన వర్గాల న్యాయం కొరకు జరిగే పోరాటంలో భాగస్వాములం అవుదాం.

ధన్యవాదములు.

మీ
పొన్నం ప్రభాకర్

శ్రీ బి.ఎస్. ఆంజనేయులు గారు,
చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ
కుల్కచర్ల

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22)** ఢిల్లీలో ఈ నెల 25న తల్కాబోర స్టేడియంలో నిర్వహించే ఓబీ సీల సమావేశానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీ ఎన్ . ఆ ం జ నే య ు ు ల ు క ు పిలుపొచ్చింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి లేఖ అందింది. బీసీలకు సముచిత స్థానం కల్పనకు భాగస్వామ్యం అయ్యేందుకు అభినందనలు తెలిపారు. ఢిల్లీలో జరిగే ఓబీసీల సమావేశంలో కాంగ్రెస్ జాతీయ స్థాయి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారు.

సూర్య
www.suryaa.com



# బిజెఎంసి ఆనంద్ ఎన్‌క్లేవ్‌ని ఆదర్శంగా తీసుకోండి

▶▶ మంచినీటి సమస్యను పరిష్కరించుకోండి నాగుల నరేందర్ ▶▶ ఒక్క ఆలోచనతో నీటి సమస్య పరిష్కారంఆనంద్ ఎన్ క్లేవ్‌లో వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీటి సమస్యను పరిష్కరించుకున్నారు





గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 22) ఈ రోజుల్లో ప్రతి ప్రాంతంలో మంచినీటి సమస్య నే.ఏ ప్రాంతంలో అయినా మీ ఏరియాలో కొల్లాయి నీరు వస్తుందా? బోరు లో నీరు ఉందా ఎండి పోయిందా? మీకు మున్సిపల్ వాటర్ రావడం లేదా అయితేరోడ్ల పైన ధర్నాలు చెయ్యడం ప్రభుత్వం పై నిందలు వెయ్యడం. ఎవరు కూడా తమ ప్రాంతంలోని నీటి సమస్యను తామే పరిష్కరించుకోవచ్చని ఆలోచించారా?అలాంటి వారందరికీ ఆదర్శంగా నిలుస్తూ తమ ప్రాంతంలోని నీటి సమస్యను తామే పరిష్కరించుకోవచ్చు అని చేసి చూపించిన వ్యక్తి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల నరేందర్.ఆయన ఒక్క ఆలోచనతో వారు నివసించే ప్రాంతాన్ని సశ్యామలంగా మార్చుకున్నారు. ప్రతి ఇంటితోపాటు రోడ్డు మధ్యలో కూడా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతి వర్షపు నీటిని వడిసిపట్టి మంచినీటి సమస్యకు చెక్ పెట్టారు. ఈ సందర్భంగా నాగుల నరేందర్ మాట్లాడుతూఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం వలన 90% వరకు నీటి సమస్యను పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు.ముఖ్యంగా మూడు ప్రధాన సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు.1 లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా కాపాడుకోవచ్చు2. వర్షపు నీటిని డ్రైనేజ్ లో వదలడం వలన అవి పొంగిపొర్లి డ్రైనేజీ వ్యవస్థ చెడిపోతున్నాయి. డ్రైనేజ్ లు పొంగిపొర్లకుండా కాపాడుకోవచ్చు 3. మన నీటిని మనమే వాడుకోవచ్చుతాము నివసించే ప్రాంతంలో వీధి లోని అందరం సమిష్టిగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని మంచినీటి సమస్యకు పరిష్కారం చేసి చూపించామని అన్నారు.ఇదే కాకుండా ప్రతి ఇంటి బోర్ లను వెయ్యకుండా తాము నివసించే వీధి మొత్తానికి రెండే బోర్లను వేయించుకున్నాము. దీని ద్వారా తమకు లక్షల రూపాయల డబ్బులు ఖర్చు మిగల డంతో పాటు విద్యుత్ వాడకం ను కూడా చాలావరకు తగ్గిందని చెప్పారు. ఇలా చేయడం వలన ఎన్నో సంవత్సరాల నుండి మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న తమ ప్రాంతాన్ని అందరం కలిసి నీటి సమస్య కు ముగింపు పలికామని వ్యాఖ్యానించారు. ఇలా ప్రతి ఒక్క ప్రాంతంలో నివసించే వారందరూ సమిష్టిగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటుకు ప్రభుత్వం కూడా సహకారం అందించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో రోడ్డుకి మధ్యలో ప్రభుత్వం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం వల్ల రోడ్లపై నీరు నిలవకుండా చేసుకోవచ్చని సూచించారు.

## ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత

దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22): ఆడపిల్లల పెళ్లి చేసిన ప్రతి తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత నందించెందుకే అర్హులైన అందరికి కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు వస్తాయని బాలపూర్ తాసిల్దార్ ఇందిరాదేవి అన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రెండు కార్పొరేషన్లు, ఒక మున్సిపాలిటీల్లో (బడంగ్ పేట్,మీర్ పేట్, జల్ పల్లి) అర్హులైన 78 మందికీ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఇందిరా దేవి, డిప్యూటీ తాసిల్దార్ మణిపాల్ రెడ్డి లు హాజరై వారి చేతుల మీదగా అర్హులందరికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఇందిరా దేవి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం చేయూత నందించేందుకే ఈ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వస్తాయని తెలిపారు. ఈ చెక్కులను వెంటనే మీ ఖాతా బ్యాంకులో జమ చేసుకోవాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డీ టీ మణిపాల్ రెడ్డి, ఆర్ ఐ జమీల్, వీఆర్ఏ శ్రీకాంత్, కృష్ణమోహన్, మండల సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మైనార్టీ విద్యార్థినీకి సియా ఫౌండేషన్ తోడ్పాటు

▶▶ ఇంటర్‌లో **431** మార్కులు సాధించిన మాడ్గులకు చెందిన సమీరా పై చదువులకు సియా ఫౌండేషన్ ద్వారా రూ. **50**వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 22): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన నిరుపేద మైనార్టీ విద్యార్థినీ సమీరా ఇంటర్ పరీక్షల్లో 431 మార్కులు సాధించింది. ఆమె పైచదువులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న సియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ అమ్జాద్ మంగళవారం సమీరా ఉన్నత విద్యాభాస్యానికి తోడ్పాటునందించేందుకు ముందుకువచ్చినట్లు ఫౌండేషన్ సభ్యులు అబ్దుల్ హఫీజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమీరా ఇంటర్మీడియట్ కు అయ్యే ఖర్చును తామే భరిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను సియా ఫౌండేషన్ చైర్మన్ అందజేశారని హఫీజ్ పేర్కొన్నారు. కల్వకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మాజీ కౌన్సిలర్ మక్బూల్, షానేవాజ్ ఖాన్, ఫౌండేషన్ సభ్యులు మిర్క్ యేజస్,జాహంగీర్,ఇంతియాజ్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని హఫీజ్ తెలిపారు.

## నేడు విద్యుత్ వినియోగంలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 22):విద్యుత్ వినియోగంలో నేడు అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నూరి నగర్, మంగలి మండి, రాంనగర్, లేక్ వ్యూ హిల్స్, సాదత్ నగర్, మహతా బాయి, సోనీ గ్రూప్ తదితర ప్రాంతాలలో విద్యుత్ వినియోగంలో అంతరాయం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సబితా ఇంద్రారెడ్డి కాలనీ, హుందా హిల్స్, గౌస్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయబడుతుందన్నారు. ఈ ప్రాంతాల ప్రజలు సహకరించాలని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ కోరారు.

## బైక్ చోరి నిందితుల అరెస్ట్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 22) ఆమనగల్లు పట్టణంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఈనెల 21 న మాడుగుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన చాట్ల శివ పార్కు చేసిన బైకును చోరీ కి పాల్పడిన నిందితులు ఫరూక్ నగర్ మండలం కొండన్న గూడెం కు చెందిన దాసరి శ్రీకాంత్, దాసరి శివ లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వెంకటేష్ చెప్పారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా తన ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్స్ రఘునాయక్, శివకుమార్ లు సీసీ కెమెరాల సహకారంతో నిందితులను గుర్తించి నిందితుల నుండి బైకును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## ఏషియన్ ట్రోఫీకి ఎంపికైన చాణస్య గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 22):మామిడిపల్లి గ్రామానికి చెందిన యువ, ప్రతిభావంతులైన ఐస్ స్పీడ్ స్కేటర్ ఈరంకి చానస్య, ఆసియా ట్రోఫీ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ పోటీకి ఎంపిక కావడం ద్వారా అద్భుతమైన ఘనత సాధించింది. బోర్న్ టూ స్కేట్ అకాడమీ ప్రధాన కోచ్ సయీద్ షఫీ శిక్షణలో ప్రపంచ స్థాయి స్కేటర్ గా ఎదుగుతుంది చాణస్య. ప్రస్తుతం శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న డిపిఎస్ ఏరోసిటీలో చదువుతున్న చానస్య, ఆగస్టులో డెహ్రాడూన్‌లో జరగనున్న ఈ పోటీలో ఆసియ దేశాలు అయినా చైనా ,సింగపూర్ ,మలేసియా ,వియత్నాం ,జపాన్ ,కొరియా మరికొన్ని దేశాలు ఈ పోటీలో పాల్గొంటున్నవి ఈ పోటీలో చాణస్య తెలంగాణ నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.చానస్య ఎంపిక ఆమె కృషి, అంకితభావం, క్రీడ పట్ల మక్కువకు నిదర్శనం. ఆమె విజయం ఆమె కుటుంబం, గ్రామం, కోచ్‌లకు గర్వకారణం.చానస్య కోచ్‌లు సయ్యద్ అహ్సన్, సయ్యద్ షఫీ ఆమె విజయంలో కీలక పాత్ర పోషించి, ఆమె ఎంపికకు ఆమెను అభినందించారు.ఆసియా ట్రోఫీ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ పోటీ ఆసియా అంతటా అగ్రశ్రేణి స్కేటర్లను ఒకచోట చేర్చే ప్రతిష్టాత్మక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో చానస్య పాల్గొనడం, స్కేటింగ్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి. ఆమె అంతర్జాతీయ వేదికపై బలమైన ముద్ర వేయాలని భావిస్తున్నారు.ఈరంకి చానస్య రాబోయే పోటీలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె కుటుంబానికి, గ్రామానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు చానస్య కుటుంబ సభ్యులు, కోచ్ లు, మామిడిపల్లి గ్రామస్తులు.

## జీఎన్‌సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) ః ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని జీఎన్‌సీ ఫౌండేషన్ చైర్మెన్ జి.చందు అన్నారు. గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జీఎన్‌సీ ఆధ్వర్యంలో బ్యాగులు, స్టేషనరీ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల చదువు విషయంలో జీఎన్‌సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తగిన సహాయసహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు లొంకా శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉషారాణి, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

–హరీష్‌రావును కలిసిన ముడిమ్యాల బీఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) ః స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిపాల్, నాయకులు శేరిరాజు, మహమ్మద్ అరీఫ్, గోనె మాదవరెడ్డి, బేగరి శివకుమార్, సాయి కిరణ్‌రెడ్డి, జూకంటి సురేష్, బేగరి నందు, శ్రీకాంత్, ఊరడి రజినికాంత్, బేగరి శ్రీకాంత్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం...

- బనకచర్లపై ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేయాలి
- పాలమూరు రంగారెడ్డి పనులను పూర్తి చేయాలి
- వికారాబాద్ జిల్లా రైతంగానికి సాగునీరు అందించాలి
- లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం
- బిఆర్ఎస్వి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశీలకులు శుభప్రద్ పటేల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 22): సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తుందని బిఆర్ఎస్వి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశీలకులు శుభప్రద్ పటేల్ అన్నారు. మంగళ వారం జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జులు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర హక్కులను కాలరాస్తూ పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టు పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు , దీనికి గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్రం జల సంఘం అనుమతులు లేకుండా, చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించకూడదు కానీ ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవీ లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బననకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రాజెక్టుకు కావలసిన నిధులు కూడా సమకూరుస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు బిజెపికి లొంగిపోయి లోపాయి కారీగా సహకరిస్తున్నాడన్నారు. ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ జరగబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టి బనకచర్లకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిందని, బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి చేస్తే సీఎం రేవంత్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నట్లు ఏదో తూతూ మంత్రంగా కేంద్రానికి లేఖలు రాసే డ్రామాలు మొదలుపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఇంతలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ సంకీర్ణ సర్కార్ ను కాపాడుకోవడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడికి తలొగ్గి తెలంగాణకు తీరని ద్రోహానికి ఓడిగడుతూ, బనకచర్ల నిర్మాణం కోసం ఇద్దరు సీఎంలు రేవంత్ చంద్రబాబుతో ఢిల్లీ వేదికగా సమావేశం ఏర్పాటు చేశారన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుందామని, గోదావరిలో తెలంగాణ వాటాను కాపాడుకుందామని ముందుకెళ్దామని ఆయన పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 85% పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను నిలిపివేయడం వలన వికారాబాద్ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు నీళ్లు రావలసిన పనులు నిలిచిపోయాయని వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా రైతుల పొలాలకు నీళ్లు అందించకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నాడని తక్షణమే పాలమూరు రంగారెడ్డి పనులను ప్రారంభించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు.

వికారాబాద్ జిల్లా కేంద్రంలో విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బనకకచర్ల ప్రాజెక్టు జరిగితే తెలంగాణ రాష్ట్ర వాటాకు కోత పడుతుందని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోట్ల మహిపాల్, వికారాబాద్ ఇంచార్జ్ మంచన్పల్లి సురేష్, చేవెళ్ల ఇంచార్జీ గణపురం శాంతి కుమార్, కొడంగల్ ఇన్చార్జ్ ఎరన్ పల్లి శ్రీనివాస్, తాండూర్ ఇంచార్జ్ భాను, పరిగి ఇంచార్జ్ రవికుమార్, బాలరాజ్ నాయక్, రవిశంకర్, సిద్దిక్వి, మహేష్, సుభాష్, కృష్ణ, సంతోష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్టీయు సంఘంతోనే ఉపాద్యాయుల సమస్యలు పరిస్కారం

- కలసి కట్టుగా ఉండి పీఆర్టీయు సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలి
- పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్



పెద్దేముల్ మండల మారేపల్లిలో పీఆర్టీయు సభ్యత్వ నమేదు కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 22)**: తెలంగాణ రాష్ట్రంలో పీఆర్టీయు సంఘంతోనే ఉపాద్యాయుల సమస్యలు పరిస్కారం అవుతుందని వికారాబాద్ జిల్లా పీఆర్టీయు అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మారేపల్లి ఉన్నత పాఠశాల వద్ద పీఆర్టీయు మండల శాఖ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు ప్రారంభం చేశారు.

అదేవిదంగా కందనెల్లి, మంబాపూర్, జనగాం, పెద్దేముల్, గాజీపూర్, ఇందూరు పాటు పలు పాఠశాలల్లో రాష్ట్ర, జిల్లా, మండల బాద్యులు సభ్యత్వ నమేదు కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పీఆర్టీయు ఎల్ల వేళల కృషి చేయడం జరుగుతుందన్నారు.

పీఆర్టీయు సంఘంతోనే ఉపాద్యాయుల సమస్యలు తీర్చడం సాధ్యం అవుతుందన్నారు. ఉపాద్యాయులు అందరు కలసి కట్టుగ ఉంది సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అంకిత భావం గల ప్రాథమిక సభ్యులే పీఆర్టీయును బలోపేతం చేసి ముందుకు నడుపిస్తారన్నారు. ఉపాద్యాయులు సంఘ నిర్మాణంలో చురుకుగ పాల్గొని అండగా ఉన్నప్పుడే సంఘం కూడ బలంగా ఉండి ఉపాద్యాయులకు అండగ ఉంటుందన్నారు. పెద్దేముల్ మండల పీఆర్టీయు సంఘం అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్ , ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలోని ఉపాద్యాయులకు సేవలు అందిచడంలోను, సమస్యలు పరిస్కారం లోను ఆహర్నిషలు పీఆర్టీయు సంఘం కృషి చేయడంతో పాటు వారికి ఎల్ల వేళల అండగా ఉందన్నారు. పీఆర్టీయులో సభ్యత్వం వలన ఉపాద్యాయులకు ఎన్నో సేవలు అందుతాయని కావున సంఘ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పెద్దేముల్ మండలంలో ఉపాద్యాయులకు ఏ సమస్యలు వచ్చిన నే నున్నానంటు సంఘం పనిచేస్తుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాద్యులు ద్యావరి నరేందర్‌రెడ్డి, గోపాల్, హేరూర్ ఆనంద్‌కుమార్ , గోబ్ర్యానాయక్, విజయ లక్ష్మీ, జిల్లా బాద్యులు ఆశోక్, రమేష్, మండల బాద్యులు బంధ్యప్ప, శివకుమార్, గోపికృష్ణతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22)**
సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన లచ్చిరాం నాయక్ కు రూ.14వేల 500 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యానికి బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంత దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రభూపాల్ రావు, గోపాల్, కృష్ణయ్య, నందు,అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఇంటర్ సీఈసీలో స్పాట్ అడ్మిషన్స్

## కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని దేవీ కిషన్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22)** కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సీఈసీ ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ.. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని అత్యంత వెనుకబడిన పేద విద్యార్థినులు, తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరిగా ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కొరకు 9550335857 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# తాండూరు ఎమ్మెల్యేను కలిసిన సెగ్మెంట్ పరిధిలోని నలుగురు ఎస్ఐలు...

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐలు



ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ లు.

**తాండూరు, మేజర్ న్యూస్(జూలై 22)**: వికారాబాద్ జిల్లా తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగురు సబ్ ఇన్స్పెక్టర్స్ మంగళవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. తాండూరు రూరల్ సీఐ నాగేష్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని కరణ్ కోట్, యాలల, బషీరాబాద్, పెద్దేముల్, పోలీస్ స్టేషన్స్‌కు చెందిన ఎస్ఐలు, రాథోడ్ వినోద్, విఠల్, నూమన్ అలీ, వేణుకుమార్‌లు కలిశారు. ఎమ్మెల్యే ను కలిసిన పలువురు ఎస్ ఐ ఇటీవల్లనే బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... శాంతి భద్రతల విషయంలో పోలీస్‌లు బాధ్యతగా ఉండాలి అని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారితో పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22)**ః జిల్లాలో మలేరియా, డెంగ్యూ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో వ్యవసాయ, ఆరోగ్యం, ఇందిరమ్మ ఇండ్లు, శాని టేషన్, వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వసతి గృహాలలో, గురుకులాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్రాగునీటి వసతి నాణ్యమైన సరుకులను ఉండే విధంగా చూడడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం ఉండాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, గురుకుల పాఠశాలల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతీ గృహాలు, గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులు, సరైన త్రాగునీటి వసతిని, నాణ్యమైన





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సరుకులు అందుతున్నాయో లేదో తెలుసుకుని, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, అదే విధంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పనులను పురోగతిలో తీసుకురావాలన్నారు. జిల్లా లో ఉండే ఫర్టిలైజర్ షాపుల వివరాలు సంబంధిత అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫర్టిలైజర్ షాపు నందు డిస్ప్లే బోర్డ్స్ ఏర్పాటు చేయాలనీ, అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉందని, రైతులకు దొడ్డు యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కలిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. శాన్నిటేషను, పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డి పిఓ జయసుధ, వైద్య శాఖ అధికారి లలిత దేవి, వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్, ఇతర మున్సిపల్ కమిషనర్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్చుతానందన్ సేవలు మరువలేనివి : మండల సత్యనారాయణ



**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జులై 22):** కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ సంస్మరణ సభ కార్యక్రమాన్ని మంగళవారం సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటి కమిటీ ఆధ్వర్యంలో జె. ఆశీర్వాదం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల సత్యనారాయణ మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా 2006 నుండి 2011 వరకు బాధ్యతలు నిర్వహించి అనేక సేవలు అందించారని కొనియాడారు. కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడంలో తన చివరి శ్వాస వరకు పనిచేశారన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడంలో ముఖ్యపాత్ర పోషించారని, వైద్య, విద్యా రంగాలో కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడంలో విశేష కృషి చేశారన్నారు. దేశంలో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం నిబద్ధతతో పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ సిపిఎం పార్టీ మున్సిపల్ సభ్యులు ఇల్లూరి భాస్కర్, కందుకూరి శారద, సుందరయ్య నగర్ శాఖల కార్యదర్శులు పోడేండ్ల శ్రీనివాసులు, ఐతరాజు కృష్ణ, బడుగు మాలాద్రి, బడుగు శంకరయ్య, యాదగిరి, సత్యం, నరసింహ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సమస్యను తీర్చండి సార్...

● పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం ముందు గోట్లపల్లి లబ్దిదారుల మేర ● దరఖాస్తు పెట్టుకుంటే ఇసుక అనుమతులు అందచేస్తాం ● తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 22)**ః

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సమస్యలు పరిష్కరించాలంటు మంగళవారం పెద్దేముల్ మండల గోట్లపల్లి ఇండిరమ్మ లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం ముందు మేర పెట్టారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అనుమతులు ఇవ్వక పోతే ఇండ్లు ఏలా కట్టాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులు ఇసుక అనుమతులు ఇస్తే రుక్మాపూర్, రెగోండి రైతులు వాగులకు వెళ్లకుండా ట్రాక్టర్లను అడ్డు కుంటున్నారని, గోట్లపల్లి గ్రామ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తాండూరు ఇసుకను అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేయడం ఓ వంతు అయితే, వాటి మరమ్మత్తులకు ఇసుకను తీసుకరావడం మరో ఎత్తు అవుతుందని గోట్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారు లు నర్సమ్మ, కుర్వ శాంతమ్మ, నమీష, రేష్మా, షమ్ము,అబ్దుల్ రషీద్,మ్యాతరి సంతోష్‌తో పాటు పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. ఇసుక అనుమతుల గురించి పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌ను లబ్ధిదారులు కోరగా , అసుక అనుమతులు ఇవ్వడానికి ఎప్పుడైన సిద్దంగా ఉన్నామని, వర్షాలు కురుస్తున్నందు న రెండు రోజుల వరకు వేచిఉండి, ఎవరికి ఇసుక అనుమతులు కావాలన్న లబ్ధిదారులు ఇండ్ల ప్రోసిడింగ్, ట్రాక్టర్ నెంబర్, హౌజింగ్ ఏఈతో ఇసుక అనుమతుల పత్రాలు తీసుకోని తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేస్తే వెంటనే పర్మిట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఇసుక అనుమతులు ఇవ్వాలంటు ప్రోసింగ్‌లను చూయిస్తున్న గోట్లపల్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

కాగ రుక్మాపూర్ వాగు సమీపంలో కోంత మంది ఇసుకకు ట్రాక్టర్‌లు పోనివ్వడం లేదని, ఆ సమస్యలను కూడ పరిష్కరించాలని పలువురు తహసీల్దార్‌కు లబ్ధిదారులు విన్న వించారు. ప్రైవేట్ విషయంతో తాము జోక్యం చేసుకోమని వారితో మాట్లాడి ఇసుకను తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం పర్మిట్లు ఇచ్చిన ప్రకారం ఇసుకను తీసుకెళ్లాలని, ఇష్టం వచ్చినట్లు రెండు ట్రిఫ్‌లకు నాలుగు ట్రాక్టర్‌ల ఇసుకను తరలించే ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతో పాటు అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాండూరు నియోజక వర్గంలోని తహసీల్దార్‌లు ఏలా ఇసుకకు అనుమతులు ఇస్తే తాము కూడ అదేమాదిరిగ పర్మిట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వస్తేను అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, దళారులను తీసుకోచ్చి ఇసుకను తరలిస్తే అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాను ప్రకారం తప్పకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## –గన్ పార్కు వద్ద ధర్నాలో పాల్గొన్న ఉద్యమకారులు



మహిళ శక్తి సంబరాలకు తరలిన మహిళలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22)** ః

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గన్‌పార్కు వద్ద చేపట్టిన ధర్నాలో చేవెళ్ల నుంచి ఉద్యమకారులు పాల్గొని సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల్లో 20శాతం కోటా కేటాయించాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమరవీరుల సాక్షిగా విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ యాలాల మహేశ్వర్‌రెడ్డి, 33జిల్లాల ఉద్యమకారులు తదితరులు ఉన్నారు.

# మహిళ శక్తి సంబరాలకు తరలిన మహిళలు



కేశంపేట నుంచి షాద్‌నగర్ మహిళ శక్తి సంబరాలకు తరలుతున్న మహిళలు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 22):** షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వం నిర్వహించిన మహిళ శక్తి సంబరాలుకు కేశంపేట మండలం నుంచి మహిళలు అధికసంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో 800 మంది మహిళలు వెళ్లారు. కార్యక్రమానికి తరలిన వారిలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రూప్లానాయక్, సురేష్‌రెడ్డి, పర్వతాలు, రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 22 ):** కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామ స్టేజీ దగ్గర ఉన్న తాగునీటి బోరులో వర్షపు నీరు చేరి కలుషితం అవుతుందని గ్రామస్థులు వాపోయారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు నిలిచి బోరులోకి చేరి కలుషితం అవుతుందన్నారు. తరచూ కురుస్తున్న వర్షాలతో తాగునీరు కలుషితం అవుతుం దని పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకో వడం లేదన్నారు. జాతీయ రహదారి ఎత్తు పెరగడం తో వర్షపు నీటితో పాటు మురుగు నీరు బోరులోకి వెళ్తుందన్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



ఉడిమేశ్వరం స్టేజీ దగ్గర బోరు సమీపంలో నిలిచిన వరద నీరు

# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల వరకు ఉచిత మందులు ● పోషణ కోరకు రూ.1000 అందచేత

● వైద్యాధికారి డాక్టర్ బుచ్చిబాబు



పెద్దేముల్ మండల కందనెల్లిలో టీబీ పై అవగాహణ కల్పిస్తున్న డాక్టర్ బుచ్చిబాబు.

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 22):** టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ బుచ్చిబాబు అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కందనెల్లి సబ్ సెంటర్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భాతర్ అభియాన్ కార్యక్రమానికి పెద్దేముల్ వైద్యాధికిరి డాక్టర్ బుచ్చిబాబు పాల్గోని మాట్లాడుతూ గ్రామాలల్లో నిర్వహించు టీబీ ముక్త్ అభియిన్‌పు ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తపోటు, హెచ్ఐవి, మదుమేహం, మధ్యపానం, ఆల్కహల్, దూమపానం, డయాలసిన్, క్యాన్సర్, బరువు తక్కువ ఉన్నవారు , 60 సంవత్సరాలు పై బడిన వంటి వారికి తదితర వ్యాధుల గురించి అవగాహణను వైద్యెలు కల్పించారు. ఈ వ్యాదులల్లో టీబీ లక్షణాలు ఉన్నవారికి క ళ్లే పరీక్షలు నిర్వహించిన ఆనంతరం ఎక్స్ రే కోరకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచడం జరుగుతుందన్నారు. వ్యాది నిర్ధారణ అయితే 6 నెలల వరకు ఉచిత మందులు , రోగుల పోషణ కొరకు రూ.1000 ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రతి వారం అన్ని గ్రామాలల్లో అవగాహణ సదస్సులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని కూడ ప్రభుత్వం నియమించడం జరుగుతుంద న్నారు. సలువురికి పోషక ఆహర కిట్లను వైధ్యులు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రమేద్ కుమార్, రసూల్, సూప్రవైజర్ సుగుణ, ల్యాబ్ టెక్నీషన్ సంతోష్, పెద్దేముల్ మండల టీబీ పోగ్రాం ఇన్‌చార్జీ క్రిష్ణ, ఏఎన్ఎంలు స్వప్న ,ఆశా కార్యకర్తలు అరుణ, శోభరాణి, జగదాంబ, ఉమేర, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# ఎంఐఎం పార్టీ ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

● సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్త వహించాలి

● ఎంఐఎం పార్టీ వికారాబాద్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్


మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 22): మెడిక్యూర్ హాస్పటల్ వారి సహకారంతో ఎంఐఎం పార్టీ నాయకులు ఆద్వర్యంలో 23 వార్డ్ అలంపల్లి లో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తగు జాగ్రత్తల తీసుకోవాలని పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ... ఎంఐఎం పార్టీ అధినేత అస్సదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఈ మెడికల్ క్యాంపు ని 248 మంది వరకు సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించడానికి సహకరించిన మెడిక్యూర్ ఆసుపత్రి సిబ్బందికు ధన్యవాదాలు తెలిపారు.గతంలో కూడా సొంత డబ్బులతో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించిన 23వ వార్డు ఇంచార్జ్ ఇమ్రాన్. రాబోయే రోజుల్లో కూడా వార్డుకు సంబందించిన ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరిస్థానాని.. వార్డు ప్రజల యోగక్షేమలే తనకు ముఖ్యమని 23వ వార్డు ఇంచార్జ్ ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు మహమ్మద్ షరీఫ్, 23వ వార్డు ఇన్చార్జ మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ జలీల్, మహమ్మద్ షైబాజ్, బిలాల్, రఫీ, అబ్బాస్ అలీ, మహమ్మద్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధిత రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి



మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 22): మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ముంపునకు గురైన శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాన్ని మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆలయ ప్రాంగణంలోకి వరదనీరు ప్రవేశించడంతో పాటు, పక్కనే ఉన్న ఓ గోదాం నుంచి వచ్చిన మురికినీరు ఆలయంలోకి చేరింది. ఈ విషయం సూర్య దినపత్రికలో కథనంగా ప్రచురితమైన నేపథ్యంలో స్పందించిన కమిషనర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.తక్షణ చర్యగా ఆలయ ప్రాంగణంలో నిలిచిన నీటిని తొలగించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గోదాం నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తామని, అక్కడి నుంచి వచ్చే మురికినీరు ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. మురికినీటిని తరలించుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ఆలయ పరిశుభ్రతకు భంగం కలిగే విధంగా వ్యవహరించరాదని గోదాం యజమానులను హెచ్చరించారు.ఈ సందర్భంగా కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ – "ఆలయ ప్రాంగణ గౌరవాన్ని కాపాడేలా శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. భక్తులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిటీ సభ్యులు సీఏ నవీన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, పరశురాం, వేముల రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (జులై 22):** రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దోమ మండల పరిధిలోని గొట్ల చెల్కక తండా గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతు కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ గొట్ల చెలక తాండ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందునాయక్, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లి తాండలో కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 22): దోమ మండల పరిధిలో దిర్సంపల్లి తాండ లో మంగళవారం నాడు దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి సమక్షంలో దిర్సంపల్లి తాండలో కాంగ్రెస్ గ్రామ కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్,ఉపాధ్యక్షులునేనావత్ హరి, ప్రధాన కార్యదర్శి రుక్కీ బాయ్,కోశాధికారి గంగ్య,సోషల్ మీడియా కన్వీనర్ పి. గణేష్‌కార్యదర్శి నేనావత్ రూప్ల ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతు కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, రాములు నాయక్, రామచంద్రారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తయ్య గౌడ్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 22):
దోమ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడిగి మొగులయ్య గౌడ్ తండ్రి దస్తయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా దస్తయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం మృతికి సంతాపం తెలిపిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) :సీపీఎం అగ్రనేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ సీపీఎం పార్టీ నమ్మిన సిద్ధాంతం

## ▶▶ అచ్యుతానందన్ సేవలు మరువలేనివి

## ▶▶ సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి దేవేందర్

కోసం కడవరకు పనిచేసిన గొప్ప యోధుడని కొనియాడారు. ట్రావెల్ కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాడి జైలుపాలై అజ్ఞాతజీవితం గడిపారన్నారు. 1964లో సీపీఎం ఏర్పాటు చేసిన 32మందిలో అచ్యుతానందన్ ఒక్కరని, కేరళ రాష్ట్రంలో 7సార్లు శాసన సభకు, 15ఏళ్ళు ప్రతిపక్షనేతగా వ్యవహరించారన్నారు. కేరళ రాష్ట్ర కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులుగా అనేక హోదాలో పార్టీ కోసం పనిచేశారన్నారు. సీఎంగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నరేష్, సీఐటీయూ అధ్యక్షులు కిష్టయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బ్యాగరి అరుణ్‌కుమార్, నాయకులు రాములు, దస్తాగిరి, ఎట్టయ్య, భారతమ్మ తదితరులు ఉన్నారు.

# అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు

### సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జూలై 22) : సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండాకు తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. ఆయన హయంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేవారు. ఊహ వచ్చిననాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్ర జెండా నీడలో పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సీపీఎంకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. 1964లో సీపీఎం వ్యవస్థాపకుల్లో వివిఎస్ అచ్యుతానందన్ ఒకరని అన్నారు. నాటి నుండి తుదిశ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద, మధ్య తరగతి కార్మిక, రైతు ఉద్యమాలలో పనిచేస్తూ సమసమాజ నిర్మాణ స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పులగల్ల గోపాల్, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, అన్నారం లెనిన్, నాయకులు అనంగళ్ల అశోక్, గడ్డం బాల్‌రాజ్, గ్యార గాలయ్య, ఏర్పుల బాల్‌రాజ్, ఒరుగంటి సత్తయ్య, బక్కతట్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ అయిన వ్యక్తి ఆత్మహత్య



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 22) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి జంగయ్య (57) అనే వ్యక్తి మిస్సింగ్ అయి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతుడుగత నెల 13 న మిస్సింగ్ అయ్యాడని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. మిస్సింగ్ అయిన వ్యక్తి గ్రామ సమీపంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని సోమవారం సాయంత్రం గొర్రెల కాపరులు గుర్తించి సమాచారాన్ని పోలీసులకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందజేయగా వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు జంగయ్య గా గుర్తించినట్లు ఆయన వివరించారు. సంఘటన స్థలంలో శవానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక

## ▶▶ అధ్యక్షులుగా నూకం రాజు ముదిరాజ్

## ▶▶ ప్రధాన కార్యదర్శిగా వెదిరే జగదీశ్వర్ రెడ్డి, కారింగ్ రాజు గౌడ్ నియామకం



మంచాల, మేజర్ న్యూస్ (జూలై 22) : స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీజేపీని బలోపేతం చేసేందుకు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నూకం రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా వెదిరే జగదీశ్వర్ రెడ్డి, కారింగ్ రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా యాట రమేష్ ముదిరాజ్, నర్ల కృష్ణ యాదవ్, పొలగోని రాజేశ్వరి, దేవర నాయక్ , కోశాధికారిగా గంట నరసింహ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత ఆయన చిత్రపటానికి నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జూలై 22): అస్తమించిన ఉద్యమ శిఖరం, కమ్యూనిస్టు యోధుడు వి ఎస్ అచ్యుతానందన్ కన్నుమూత ఆయన చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో బాలాపుర చౌరస్తాల్లో ఘన నివాళి. ఉద్యమ నాయకుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు వి ఎస్ అచ్యుతానందన్ కార్మికుల సమస్యలపై ఉద్యమలను నిర్మించారు. ఆయన కన్నుమూతకు కార్మికులందరూ జోహార్లు తెలిపారు. ఆయన తిరుగులేని ప్రజానాయకుడిగా ఎదిగారు. ముఖ్యమంత్రిగా కేరళ ను ప్రగతి పథంలో నడిపారు. ప్రజలందరికీ విలువతో కూడుకున్న ఎదురులేని ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ప్రజా ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. బాలాపూర్ మండలం సిఐటియు అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి జోహార్లతో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కే నరసింహ, ఎం ఎం సి ప్రధాన కార్యదర్శి సిపిఎం ప్రకాష్ రెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్. యాదగిరి చారి, సిఐటియు బాలాపూర్ మండల్ నాయకులు శేఖర్ యాదవ్, సిపిఎం సిఐటియు పలువు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న బిసి వసతి గృహాన్ని కూల్చివేసిన మున్సిపాలిటీఅధికారులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 22) పట్టణంలో ఊరు మధ్యలో ఉన్న ప్రభుత్వ బీసీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ జెసిబి సహాయంతో కూల్చివేత పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న బీసీ హాస్టల్ భవనం చుట్టుప్రక్కల నివసించే గృహాల, కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. కాలనీవాసుల శిథిలావస్థ భవనంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు పలుమార్లు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో కాలనీవాసుల ఫిర్యాదు మేరకు శిథిలావస్థ భవన కూల్చివేత పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు.

# హైటెన్షన్ విద్యుత్ వైర్ల బాధిత రైతులకు నష్ట పరిహారం పెంచాలి

### – సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 22): రైతుల పొలాల గుండా హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడంతో పేద, మధ్య తరగతివర్గాల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద రైతుల పొలాల మీదుగా ర్వాటుచేస్తున్న 765కెవి బీదర్ – మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ బాధిత రైతులందరికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు హై టెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని కోరుతూ మంగళవారం రైతులతో కలిసి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటు చేస్తున్నందుకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేయాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందన్నారు.కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుండడంతో బహిరంగ మార్కెట్ ధర గజానికి 20 నుంచి 25 వేలు పలుకుతుందని, హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హై టెన్షన్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు పరిహారం బహిరంగ మార్కెట్ ధరను అనుసరించి అందించాలని, లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని లక్ష్మీనర్సింహ్మారెడ్డి హెచ్చరించారు.వినతిపత్రం అందజేసినవారిలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ , అన్మాస్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు.

# ఇబ్రహీంపల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) : చేవెళ్ల మున్సిపాల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో మంగళవారం ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ముస్తాబు చేసి పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుల దరువుతో ఊరేగింపుతో ఆలయం వద్దకు చేరుకుని ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, నాయకులు మనోహర్‌రెడ్డి, అంజయ్య, స్వామిగౌడ్, జగన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రామాగౌడ్, కుమార్‌గౌడ్, మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి...

● డాక్టర్ మజీద్ ఖాన్



బంటారం కేజీబీవీ హాస్టల్ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న డాక్టర్



**బంటారం,మేజర్ న్యూస్ (జూలై 22):** వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్లో చదువుతున్న విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని బంటారం ప్రాథమిక దవఖాన వైద్యుడు డాక్టర్ మజీద్ ఖాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలను, వంటగది, విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలు, కూరగాయలు వంటి వివరాలను ఎస్ఓ శైలజను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఓ శైలజ మాట్లాడుతూ.... విద్యార్థినులకు తరచుగా కండ్ల లోఎరుపు సమస్య వస్తుందని వాటి వల్ల నొప్పితో బాధపడుతున్నారని డాక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాంటి సమస్య ఉన్న విద్యార్థులను మజీద్ ఖాన్ పరీక్షించి పలు సూచనలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు తరచుగా చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రమైన నీరును త్రాగాలని, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యమైనదిగా పరిశుభ్రమైనదిగా అందించడానికి పాఠశాల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కళ్ళలో మంట, ఎరుపు సమస్యపై విద్యార్థులు ఆందోళన చెందగా ఎలాంటి భయం అవసరం లేదని బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. శుభ్రమైన నీటితో కళ్ళను కడుకోవాలని అన్నారు. ఎక్కువగా ఇన్ఫెక్షన్ ఉంటే ఐ డ్రాప్ వాడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఓ శైలజ, ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ విజయ్ కుమార్, ఏఎన్ఎం స్వరూప, ల్యాబ్ టెక్నీషియన్ రవి, పాఠశాల సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ నిత్యానందను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్

## స్థానిక సమస్యల పరిష్కారంపై కమిషనర్‌కు వినతి



కమిషనర్‌ని కలసి సన్మానిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 22) :** ఎల్లంపేట కొత్తగా ఏర్పడిన పురపాలక సంఘం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిర్ర నిత్యానందను మేడ్చల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్ ముదిరాజ్ మంగళవారం కార్యాలయంలో కలసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆయన ఎల్లంపేట పురపాలక పరిధిలో నెలకొన్న ప్రధాన సమస్యలను కమిషనర్‌కు వివరించారు. డ్రైనేజ్, రోడ్లు, చెత్త పరిక్రమ నిర్వహణ, వీధి దీపాల లాంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విన్నపం మేరకు స్పందించిన కమిషనర్ నిత్యానంద మాట్లాడుతూ,.. ప్రజల బాగు దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు.ఈ సమావేశంలో శ్రీను నాయక్, నర్సింగ్ రావు, బాలగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మేడ్చల్ జిల్లా చైర్మన్‌గా సగ్గు సాయికుమార్ నియామకం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై 22):** జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం మేడ్చల్ జిల్లా చైర్మన్‌గా సగ్గు సాయికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఘట్కేసర్‌లోని సగ్గుటవర్స్ ఆవరణంలో గల రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమానికి జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్ ముఖ్య అతిథులుగా హాజరై, సాయికుమార్‌కు అధికారిక నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా మసాద్, జాయింట్ సెక్రటరీగా నరేష్, మండల కార్యదర్శిగా నర్సింగ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా వీరికి చైర్మన్ కాసాల నాగరాజు, సౌత్ జోన్ చైర్మన్ డా. యాదవ రెడ్డి, ఉమెన్ వింగ్ రాష్ట్ర చైర్‌పర్సన్ ఎన్. ప్రవీణ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్పోక్స్ పర్సన్ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఐడీ కార్డులు మరియు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులుపిసిసి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగ్గు అనితసంఘ కార్యకర్తలు సగ్గు పరమేశ్వరి, రాష్ట్ర వైస్ చైర్మన్ అశోక్ కుమార్ జనరల్ సెక్రటరీ జితేందర్ సింగ్ రానా, కంటోన్మెంట్ వాసి సీనియర్ న్యాయవాది ఏబెల్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని గొప్పగా విజయవంతం చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన సేవా భావనను కలిగి ఉండాలి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 22):విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన సేవా భావనను కలిగి ఉండాలని రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రూపా రెడ్డి అన్నారు.చౌదరిగూడ విజయపురి కాలనీలోని రోటర్ డ్యామ్‌స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రూపా రెడ్డి నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి బ్యాడ్జీలు స్కార్ఫులు అలంకరించారు. ఈ సందర్భంగా రూపా రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే సేవా దృక్పథంతో పాటు నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంలో తమ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యాలాలలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



## పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి,రాములు

యాలాల మేజర్ న్యూస్ :(జూలై 22) పిఆర్టియు యాలాల్ మండల ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ జుంటుపల్లి పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రిష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి రాములు నేతృత్వంలో నిర్వహించబడింది.మండల ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు పాటుపడాలి అదేవిదంగా విద్యాభివృద్ధికీ పాటుపడాలని తెలియజేశారు, మండల అధ్యక్షులు క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు,జీపీఫ్ ఫైనల్,మెడికల్ రీయింబర్స్‌మెంట్,ఈఎల్ సరెండర్,సర్వీస్ బుక్ అప్డేట్ వంటి అంశాలపై చర్చించాం.ఈ వివరాలను జిల్లా,రాష్ట్ర శాఖలకు తెలియజేస్తాం అన్నారు, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూ.. పిఆర్టియు అనేది ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పని చేస్తున్న ఏకైక సంఘం. ఎన్నో సమస్యలు పరిష్కరించడంలో మన సంఘం ముందుంది అని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పటేల్ మహేష్ కుమార్,వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి లక్ష్మయ్య,శ్రీధర్ రెడ్డి జిల్లా సభ్యులు ఆశనప్ప,ప్రభాకర్ చారీ,రవీంద్రనాథ్ చంద్రశేఖర్, మండల సభ్యులు వెంకటయ్య,రవి జోషి, రవీందర్ రమాకాంత్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్

కీసర,మేజర్ న్యూస్,(జులై 22): పైలట్ 1962 (డ్రైవర్) మరియు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌లో 102 వాహనాల పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయని ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు జిరాక్స్ కాపీల సెట్‌ను తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావచ్చున్నారు. ఇందుకు పైలట్

**అర్హత** వయస్సు: 22 నుండి 35 సంవత్సరాలు

ఎత్తు: 5.4, విద్యా అర్హతలు: 10వ తరగతి ఉత్తీర్ణత.

బ్యాడ్జ్ లైసెన్స్‌తో LMV ఉండాలి.

**ఇంటర్వ్యూ సమయం:** ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 14:00 వరకు

**ఇంటర్వ్యూ:** 108 కార్యాలయం జిల్లా ఆసుపత్రి కింగ్ కోటి జరుగుతుంది.

ఏదైనా ఇతర సమాచారం కోసం, మీరు ఈ క్రింది నంబర్‌ను సంప్రదించవచ్చు.

రవి : 9676120894

# మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 22) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు.పరిశుభ్రతకు ప్రాముఖ్యతను ఇస్తూ ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు పనులు చేపడుతున్నామని,వందరోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి చెత్త వేయకుండా మున్సిపల్ అధికారులు ముగ్గులు వేసి మొక్కలను నాటడం జరిగిందన్నారు.స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లను శుభ్రపరచడం జరిగిందన్నారు.భువన్ సర్వేలో భాగంగా మిక్స్డ్, కమర్షియల్ భవనాలను గుర్తించి ఆస్తి పన్ను మదింపు చేశామని తెలిపారు.చెత్త నిర్వహణపై ఇంటింటికి స్వచ్ఛ ఆటోలను పంపించి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేసే విధంగా అధికారులతో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.చెత్త వేసిన చోట శుభ్రం చేసి ముగ్గులు వేసి, మొక్కలను నాటుతున్నామని, చెత్త వేయకుండా జరిమానా బోర్డులు పాతున్నామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలకు అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత, ఆర్ ఐ వినయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సురేష్, అధికారులు బాల్ రాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్చాలి!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః జైభీం మహాసేన ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్సమావేశం జరిగింది. భారత రాజ్యాంగాన్ని కేరళ ప్రభుత్వం 6వ తరగతి నుండి 10తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాల్లో చేర్చినట్లుగా తెలుగు రాష్ట్రాల్లో కూడా చేర్చాలనే డిమాండ్తో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.భరత్భూషణ్,ఎం.అంజన్న, జీ.అశోక్, ఎం.నాగేశ్వరరావు, సిద్దేశ్వర్, పసునూరి రవీందర్, మాస్టర్జీ,నర్సింహ్మా తదితర దళిత నేతలు పాల్గొన్నారు.

# ఆహ్వానం పాలపర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యా రాణి హరియాన రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని రాంనగర్ లోని వారి కార్యాలయంలో పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా సత్కరించారు.తాము నిర్వహించబోయే సాంస్కృతిక కార్యక్రమాలకు తప్పక హాజరు అవుతానని దత్తాత్రేయ అన్నరని ,ఈ మాట తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చినదని సంధ్యారాణి అన్నారు.ఈ సత్కార కార్యక్రమం లో జర్నలిస్ట్ నాగార్జున పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ బిజెపి పాలకవర్గ సభ్యులు ప్రకటించిన టి .అంజన్ కుమార్



గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 22) నార్సింగి మున్సిపాలిటీ భారతీయ జనత పార్టీ పాలక వర్గాని నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుల మొండెనాగేష్ యాదవ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జిల్లా మాజీ అధ్యక్షులు టి. ఆంజన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యుల పేర్లను నార్సింగి మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులుగా బి. కిరణ్ కుమార్, ఎస్ శేఖర్ అప్ప,డి. శ్రీనివాస్, డి.మంగ, ప్రధాన కార్యదర్శులుగా ఎం. అనిల్ కుమార్,వి. బ్రహ్మచారి, కార్యదర్శులుగా సాయికిరణ్, రాజేందర్ , చెన్నయ్య , ఎం సునీత, కోశాధికారిగా జి రవి యాదవ్, సభ్యులుగా భాస్కర్ మల్లేష్, కృష్ణ ,మల్లేష్ యాదవ్, రాజేశ్వర్, యాదయ్య, నరేష్ ,ఐలమ్మ లు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ మాజీ వైస్ చైర్మన్ కె . నరేందర్ రెడ్డి , జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. మహాలింగం గౌడ్ ,నార్సింగి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

# లైబ్రరీలో బోనాలు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సిటీసెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో మంగళవారం శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి బోనాల వేడుకలు నిర్వహించారు. నగర గ్రంథాలయ సంస్థ పరిధిలోని అన్ని గ్రంథాలయాల నుండి ఉద్యోగులు, మహిళాఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొన్నారు.మాజీ ఎంపీ ఎం.అంజన్కుమార్ యాదవ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

# స్ట్రీట్ వెండర్స్ సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆనంద్నగర్ చౌరస్తా మత్తుగూడ కాలనీ రోడ్డు లో స్ట్రీట్ వెండర్స్ తమ చిరు వ్యాపారం నడుపుకుంటుంటే జిహెచ్ఎమ్సి అధికారులు, రాజీవ్ స్వగృహ నివాసితులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్ట్రీట్ వెండర్ల పనులకు విఘాతం కల్పిస్తు షాపులను ధ్వంసం చేస్తున్నారని ఈ విషయంపై దృష్టి సారించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు జిహెచ్ఎమ్సి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్, హయత్నగర్ డిప్యూటీ కమీషనర్కు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులకు కార్మికులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. జిహెచ్ఎమ్సి నుండి చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చిరు వ్యాపారులకు ఆర్ధిక సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి వీరయ్య, నాయకులు ఎరుపుల యాదయ్య, కొత్త సైదులు, సురేష్రావు, బుట్టా కృష్ణ, ఎం. లావణ్య, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నాట్య గురువులకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ క్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆహుతిలను అలరించాయి అతిథులుగా డాక్టర్ ఎంకే రాము , సూపర్డెంట్ పి వి పి అంజనీ కుమారి , నృత్య గురువులు డాక్టర్ అది కేఎన్ రాజేశ్వరి శ్రీధర్, పి లావణ్య వాగ్దేవి, శ్రీమతి రాధా శేఖర్, స్వరాజ్య లక్ష్మి, స రస్వతీ రాజ్ వికారాబాద్, చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు,.. డాక్టర్ ఎం కె రాము గురువు గురించి పూర్తిగా వివరించారు....ఈ కార్యక్రమంలో శ్రీమతి హరిణి ఈమధ్య ఆ ర్ధ వర్షిని (నర్తనం డాన్స్ ఇన్స్టిట్యూట్ ) . గురుపూజోత్సవం పురస్కరించుకొని వీరిద్దరిని ఘనంగా సన్మానించారు కళా జాగృతి పద్మ వెంకటేష్... ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.

# బీఆర్ఎస్ యువ నాయకుడు రాహుల్ పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ యువ నాయకుడు రాహుల్ పటేల్ ఆధ్వర్యంలో బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, నాయకులు దినేష్ చౌదరి, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా ఇతర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# మహిళల చేతివృత్తులకు మార్కెట్ గేట్వే

● కేఎల్లార్ కాలనీలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, ఎస్హెచ్జీ ఉత్పత్తుల స్టాల్స్‌కు విశేష స్పందన
● మేడ్చల్ మున్సిపాలిటీ-మెప్మా సంయుక్తంగా ఏర్పాటు
● కమిషనర్ చంద్రప్రకాష్ ప్రారంభోత్సవం

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 22):** మేడ్చల్ మున్సిపాలిటీ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మంగళవారం కేఎల్లార్ కాలనీలో "స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ & మహిళా ఉత్పత్తుల ప్రదర్శన మేళా" నిర్వహించారు. ఈ మేళాలో మహిళా స్వయం సహాయ సంఘాల సభ్యులు తాము స్వయంగా తయారు చేసిన ఆహార, గృహోపయోగ వస్తువులను విక్రయించేందుకు వీధి అంగళ్లలో 35 స్టాల్స్ ఏర్పాటు చేశారు.

**ప్రజలకు తక్కువ ధర, నాణ్యతతో వస్తువులు:**
ఈ స్టాల్స్ ద్వారా మహిళలు తక్కువ ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులను నేరుగా ప్రజలకు అందించారు. ఆహార పదార్థాలు, హస్తకళ ఉత్పత్తులు, రోజువారీ ఉపయోగించే వస్తువులు వివిధ విభాగాల్లో స్టాల్స్‌ను విస్తరించి ప్రదర్శించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

**కమిషనర్ ప్రారంభం – శిక్షణతో నైపుణ్యాలు**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ ప్రారంభోత్సవం చేశారు. స్టాల్స్‌ను సందర్శించి మహిళల తయారీ సామర్థ్యాన్ని అభినందించారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు నాణ్యత ప్రమాణాలతో ఉత్పత్తులు తయారు చేయడంలో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.

**ఆర్థిక స్వాలంబనకు మెప్మా ప్రోత్సాహం:**
మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు బలమైన వేదికగా ఈ తరహా కార్యక్రమాలు నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇన్‌చార్జ్ టీఎంసీ నరేష్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


కేఎల్లార్ కాలనీలో ఉత్పత్తుల ప్రదర్శన

# నిబంధనలు మేరకే ప్లాటు కొనుగోలు చేసి నిర్మాణం




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జులై 23) :** న్యాయపరంగా ప్లాట్ కొనుగోలు చేసి హెచ్ఎండీఏ అనుమతితో ఇంటి నిర్మాణం చేస్తుంటే కొందరు కాలనీ వాసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని బానోత్ బుజ్జి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెముల సర్వేనెంబర్ 747, 750ల లోని లక్ష్మీనగర్ లో 433 గజాల ప్లాటును పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేశానని మంగళవారం ఆమె విలేకర్ల సమావేశంలో తెలిపారు. తాను 2022లో ప్లాట్ కోనుగోలు చేసి తన కూతురుకు గిఫ్ట్ డీడ్ చేసి, హెచ్ఎండీఏ అనుమతులు పొందినట్లు తెలిపారు. అంతే కాకుండ పోచారం మున్సిపాలిటీకి సెట్ బ్యాక్ కోసం 15 శాతం స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేసి, 10 శాతం స్థలాన్ని మున్సిపాలిటీకి మార్టిగేజ్ చేసినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం గది నిర్మించుకోని కరెంట్ మీటర్, నీటి కనెక్షన్ తీసుకున్నానని. ప్రస్తుతం ప్రహారిగోడ నిర్మాణం చేసుకుంటు ఉంటే కాలనీకి చెందిన కొందరు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తమను కలిసి కాలనీలో ఇళ్లు నిర్మాణం చేసుకోవాలని బెదిరింపులకు పాల్పడుతూ అవమానానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. తనని కావాలనే బెదిరించి ప్లాట్ ను ఆక్రమించాలని చూస్తున్నారని తెలిపారు. తనకు రక్షణ కల్పించి, ఆస్తిని కాపాడాలని కోరారు.

# పట్టా భూమిలో ఇంకుడు గుంతను త్రవ్వించిన పంచాయతీ కార్యదర్శి

## మండిపడుతున్న భూ యజమాని



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 22)ః మోమిన్ పేట మోమిన్ పేట మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదే గ్రామానికి చెందిన సర్వే నంబర్150 లో గల భూమిలో ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న అట్టి భూమికి చెందిన యజమానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంకుడు గుంత తవ్వించడం ఏంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయమై భూమి యజమాని కార్యదర్శిని అడగ్గా అట్టి భూమి ప్రభుత్వ భూమి అని త్రవించాను మీ పట్టా భూమి అని తెలవదు అని చెప్పడం ఏంటని అన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎంపీఓ యాదగిరి ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించినట్లు తెపపారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, జన సంచారం ఉండే ప్రాంతము కాబట్టి ఇక్కడ ఇంకుడు గుంత తీయడం వల్ల చుట్టుపక్కల కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందని వారికి తెలిపారు. ఊరు చివరన ఇంకుడు గుంత తవ్వించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కార్యదర్శికి, ఎంపీఓ యాదగిరికి వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి సీట్లు పెంపు

● ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి
: జిల్లా అధికారి వినోద్ కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూలై,22):**



అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ప్రతి సంవత్సరం లభించే సీట్ల సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం 210 నుంచి 500కు పెంచిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే అర్హులైన ఎస్సీ విద్యార్థులు 2025 ఆగస్టు 31 లోపు https://www.tgepass. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకోవాలన్న లక్ష్యంతో ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# రాస్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత....

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరువ తీసుకోవాలి ● ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ,యువకులు




యాలాల్ ,మేజర్ న్యూస్:(జూలై 22) :మండలంలోని రాస్నం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ సాంఘిక శాస్త్రం రెండు పాఠ్యాంశాల ఉపాధ్యాయులు ఒకరు జూనియర్ లెక్చరర్ గా ఒకరు రిటైర్డ్ అయ్యారు వారి స్థానాలు ఖాళీగా ఉన్నందున విద్యార్థులు ముఖ్యంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు చాలా నష్టపోతున్నారు కాబట్టి ఈ విషయంపై తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వికారాబాద్ జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరువ తీసుకొని జడ్పిహెచ్ఎస్ రాస్నం పాఠశాలకు ఆ రెండు పాఠ్యాంశాల ఉపాధ్యాయులను నియమించాలని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు యువకులు కోరుకుంటున్నారు.

# కోరిన కోరికలు తీర్చే పోచమ్మ తల్లి...

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి ఐదు లక్షల విరాళం అందజేసిన బొడిగె రాందాస్ గౌడ్ దంపతులు



మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జూలై 22 ):కోరిన కోరికలను తీర్చే చల్లని తల్లి పోచమ్మ అమ్మవారని పీర్జాదిగూడ నగర మాజీ కోఆప్షన్ సభ్యులుబొడిగే రాందాస్ గౌడ్ అరుణ దంపతులు అన్నారు. ఈ మేరకు మంగళవారం పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలను శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి విరాళాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .... గ్రామ దేవతలను పూజిస్తే సకల సౌఖ్యాలతో పాటుగా మహమ్మారిల బారిన పడకుండా గ్రామ దేవతలు రక్షిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రభాకర్, ఉదయ్ రాజ్ గౌడ్, అఖిల్ గౌడ్, నితీష్ గౌడ్, సిద్ధార్థ గౌడ్,విగ్నేష్ గౌడ్,అర్జున్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మానానికి విరాళం అందజేస్తున్న బొడిగె రాందాస్ గౌడ్ అరుణ దంపతులు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై16):**


ఏఈ రాఘవేంద్రరావు

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట ఏఈ జె. రాఘవేందర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి శామీర్ పేట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి నల్సర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సెలబ్రిటీ క్లబ్, పెద్దమ్మ కాలనీ, హైవే రోడ్డు, కట్ట మైసమ్మ, తాసిల్దార్ కార్యాలయం ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 5 గంట వరకు, 11 కెవి బొమ్మరాసిపేట్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా బొమ్మరాసిపేట,బాబా గూడ గ్రామలు, క్రషర్ మిషన్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# లక్ష్మాపూర్ తండాలో ఘనంగా సీతలా భవాని పండుగ...



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జులై 22):**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి పురపాలక సంఘం లక్ష్మాపూర్ తండాలో గిరిజనలు ప్రతి ఏట ఆషాడంలో నిర్వహించుకునే సీతలా భవాని పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాడంలో సీతలా భవాని మాత పండుగను జరుపుకుంటామని, వర్షాలు విరివిరిగా కురిసి, పంటలు బాగా పండాలని, మానవళికి, జీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలని ఈ పండుగను జరుపుకుంటామని జిల్లా గిరిజన యువజన సంఘం నాయక్ గుగ్లావత్ వెంకటేష్ నాయక్ తెలిపారు. ఈ పండుగ సందర్భంగా తండా వాసులంతా సాంప్రదాయ దుస్తులతో, తాండ ప్రధాన చౌరస్తాలో నృత్యాలు చేస్తూ గిరిజన పాటలు పాడుతూ సీతల భవాని కి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సక్రి లక్ష్మణ్, అంజి నాయక్, రఘు నాయక్, హీరాలాల్ నాయక్, నందు నాయక్, శంకర్ నాయక్, సికిందర్ నాయక్, భాన్యా నాయక్, పాండు నాయక్, బంజారా మహిళలు పాల్గొన్నారు.